విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 18, నవంబర్ 2024

వైద్య సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన ఐదు మంది వైద్య సిబ్బందిపై సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి ఆదివారం తెలిపారు. ఈ నెల 16వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన సి.నీలిమ, ఎఫ్ఎన్ఓ, డి.నాగరాజు, తోటీలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎలాంటి సెలవు, ముందస్తు అనుమతి, చెప్పా పెట్టకుండా విధులు బహిష్కరించిన ఎం.అన్న పూర్ణ, స్టాఫ్ నర్సు, బి.రేఖ, ఫార్మసిస్ట్, గ్రేడ్ -2, ఎం.శంకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ మొత్తం ఐదు మంది వైద్య ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఇంటి స్థలాల వ్యక్తిగత అర్జీలకు సిద్ధమవ్వండి

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణంలోని కొండపేట కాలనీవాసులకు సీపీఐ ఆధ్వర్యంలో సచివాలయాల దగ్గర ఇంటి స్థలాల వ్యక్తిగత అర్జీలని ఇచ్చి జయప్రదం చేయాలని ఆదివారం సీపీఐ పట్టణ కార్యదర్శి మోట రాముడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం మంజూరుతో పాటు, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని కోరుతూ నేడు సచివాలయాల దగ్గర ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్,సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు లక్ష్మీదేవి, నాయకులు మండల కార్యదర్శి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

సోమిశెట్టి, నాగేంద్రలను సన్మానించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో కర్నూలు జిల్లాకు చెందిన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల నాగేంద్రలకు పదవులు దక్కడంతో వారిని నంద్యాల టిడిపి కార్యాలయం నందు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో విశ్వాస పాత్రులుగా ఉంటూ కుడా చైర్మన్‌గా నియమి తులైన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన నంద్యాల నాగేంద్రను అభినందించారు. వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి, పబ్బతి వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల యజమానులు జాగ్రత్త..

విశాలాంధ్ర - బనగానపల్లె : ఆవుల యజమానులు జాగ్రత్తగా తమ ఆవులను ఇంటి ఆవరణలో నిర్బంధించు కోవాలని బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజుల నుంచి పట్టణంలో రోడ్లపై కనిపించిన ఆవులను గోశాలకు తరలిస్తున్నామని గోశాలకు చేరిన ఆవులు యజమానులకు సంబంధం ఉండదని తెలిపారు.

భాషపై పట్టు.. పతకాలు కొట్టు

విశాలాంధ్ర - చాగలమర్రి : తెలుగుపై పట్టు సాధించి ఎక్కడ భాషా పోటీలు జరిగినా పాల్గొని బహుమతుల పంట పండిస్తున్నారు పెద్దబోధనం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి డి. యశ్వంత్. తెలుగు విభాగంలో సాహిత్యం, కథలు, పుస్తక సమీక్షల్లో పోటీల్లో పాల్గొని బహుమతులను సాధిస్తూ విద్యార్థిలోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 2024 సెప్టెంబరులో పురిమళ్ల ఫౌండేషన్ నిర్వహించిన జాతీయస్థాయి పుస్తక సమీక్షలో 300 మంది పాల్గొంటే విజేతగా నిలిచారు. జాతీయస్థాయిలో జ్ఞాపిక, పతకాన్ని దక్కించుకొన్నారు. పుస్తక సమీక్షలో విజేతగా నిలవడంతో తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్ చోటు దక్కించుకున్నాడు. యశ్వంత్ రాసిన అయిదు నీతి కథలు కూడా నీతి పరిమళ పుష్పాలు అనే పుస్తకంలో ప్రచురితమయ్యాయి. మాచిరాజు బాలసాహితీ పీఠం, హైదరాబాదు నిర్వహించిన కథల పోటీల్లోనూ విజేతగా నిలిచి ప్రశంసాపత్రాన్ని దక్కించుకున్నారు.

కార్మికులు ఏఐటీయూసీలో చేరిక

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలోని ఆదివారం సీపీఐ కార్యాలయం ఐస్ బండి కార్మికులు 10 మంది చేరినట్టు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య,ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ కార్యదర్శి జి. అబ్బాస్, సీపీఐ డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ సీపీఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ సమక్షంలో ఐస్ బండి కార్మికులు బుగ్గ రాముడు,సర్దార్ బాగ్,అబ్దుల్ యూసఫ్, అబ్దుల్లా ,రామచం ద్రుడు, సింహాద్రి, ఇమాములు, షేక్ శర్మస్ చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ ఏఐటియుసి చేసే పోరాటాలను చూసి న్యాయం జరుగుతుందని నమ్మి ఏఐటీయూసీల చేరిన ఐస్ బండ్ కార్మికులకు ఏఐటీయూసీ ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. 2013 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్ట్రీట్ వెండర్స్ చట్టం తీసుకొని వచ్చి కార్మికులకు పట్టణ స్థాయిలో మున్సిపల్ అధికారులు గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఎలాంటి స్యూరిటీ లేకుండా సబ్సిడీ లోన్లు ఇప్పించాలన్నారు. బీమా సౌకర్యం,ఇల్లు లేని కార్మికులందరికీ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ,కార్మికుల పిల్లలకు ఉచితంగా విద్య ,వైద్యం అందించాలని ఆనాడు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని దానిని పాలకులు తుంగలో తొక్కి స్ట్రీట్ వెండర్స్ ఐస్ బండి కార్మికుల సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఐస్ బండి కార్మికులకు వారి హక్కులు సాధించేందుకు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు దిగుతామని తెలిపారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

విశాలాంధ్ర - నందికొట్కూరు : స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించే సమయం ఆసన్నమైన దని సీపీఐ అనుబంధం ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని కోట వీధిలోని యూనియన్ బ్యాంకు సమీపంలోని కాంప్లెక్సులో బిగించిన స్మార్ట్ మీటర్లను పరిశీలించారు. పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల కంటే ముందు వైఎస్సార్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగియడానికి సిద్ధంగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే అడ్డుకుంటామని అవసరమైతే మీటర్లను తగలబెడతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పినటు వంటి మాటలు ఈరోజు గుర్తుకు రాలేదా అని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే ప్రజల పైన వినియోగదారుల పైన స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధంగా ఈ ప్రభుత్వం ఉందని, దాదాపు 6 72 కోట్లు దీనికి అదనంగా 12 వేల కోట్లు మొత్తం 18 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన భారం వేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మేము అధికారంలోకి వస్తే 30% తగ్గిస్తామని ఇప్పుడు గెలిచిన వెంటనే హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ఇచ్చినటువంటి హామీలో భాగంగా స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యుత్తు పోరాటం నిర్వహించాల్సి వస్తుందని అందువల్ల ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మీటర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే వామపక్ష రైతు సంఘాలతో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాటేపోగు స్వామ న్న, నాగరాజు, సామేలు తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జీ పాలన ఇంకెన్ని రోజులు..

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గత రెండు నెలలుగా ఇంచార్జీ పాలన కొనసాగుతుంది. ఇక్కడ పనిచేస్తున్న గ్రామ కార్యదర్శి హరిలీల బదిలీపై వెళ్లారు. మంత్రాలయంలో పనిచేస్తున్న నాగరాజును వెలుగోడు గ్రామ కార్యదర్శిగా జిల్లా అధికారులు పోస్టింగ్ ఉత్తర్వులు ఇచ్చారు.కానీ నాగరాజు వెలుగోడు కార్యదర్శిగా పదవీ బాధ్యతలు ఇంతవరకు చేపటలేదు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి లేక ఖాళీగా ఉంది. రేగడ గూడూరు గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న సుంకన్నకు వెలుగోడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. ఒక కార్యదర్శి రెండు గ్రామాలను చూసుకోవడం ఇబ్బంది కరంగా ఉంటుంది.వెలుగోడులో సుమారు 40000 జనాభా కలిగి ఉంది. గ్రేడ్ వన్ పంచాయతీ పరిపాలన బాధ్యతలు ఎక్కువగా నిర్వహించాల్సి ఉంది. పట్టణంలో 21 వార్డులు ఉన్నందువల్ల అన్ని బాధ్యతలను గ్రామ కార్యదర్శి చూసుకోవాల్సి ఉంది. పారిశుధ్య పనులు, నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, ఇంటి పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనులు, కొళాయి మరమ్మతులు,బిల్డింగ్ అప్రూవల్స్, వీధి దీపాలా నిర్వహణ గ్రామ కార్యదర్శి పనులు చేయాల్సింది.అన్ని పనులు చేయాలంటే రెగ్యులర్ గ్రామ కార్యదర్శి తోనే సాధ్యమవుతుంది.గ్రామ కార్యదర్శి సుంకన్న రేగడ గూడూరు, వెలుగోడు రెండు గ్రామాలను చూసుకోవాల్సి ఉన్నందువల్ల ఎంతో ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇంచార్జిగా ఉన్నందువల్ల కొన్ని పనులు చేయలేకపోవచ్చు. జిల్లా అధికారులు స్పందించి వెలుగోడుకు రెగ్యులర్ గ్రామ కార్యదర్శిని నియమించాలని , లేదా ఉన్న కార్యదర్శి కి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

శనగపై రైతన్న ఆశలు..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రబీలో వర్షాధారంగా సాగుచేసిన పప్పు శనగ పంటపై రైతన్నలు ఆశలు పెట్టుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో సాధారణంగా రైతులు రబీలో ఎక్కువగా సెనగ పంట సాగు పైనే ఆసక్తి కనపరుస్తుంటారు. అడప దడప కురిసిన వర్షాలతో ఖరీఫ్లో ఎక్కువగా కందిని సాగు చేయగా రబీలో సెనగ పంటను సాగు చేశారు. రబి ప్రారంభంలోనే సాగుకు అవసరమయ్యే వర్షం కురవడంతో ఆసక్తి కనపరిచారు. గత రెండు మూడు సంవత్సరాలుగా వర్షభావం వెంటాడడంతో కొన్ని గ్రామాలలో శనగసాగు చేయలేని దుర్భర పరిస్థితులు వెంటాడాయి. కొన్ని గ్రామాలలో సాగుచేసిన పంట ఎండిపోయి రైతన్నలు నష్టాలను మూటకటుకున్నారు. మండలంలోని నందిపాడు, తిమ్మనాయునిపేట, కోటపాడు, పెద్దవెంత్రుల, కమ్మవారి పల్లి, నాగశెట్టిపల్లి, హనుమంతు గుండం,ఎర్రగుడి, బెలుం సింగవరం, మీర్జాపురం, కొలిమిగుండ్ల తదితర గ్రామాల పరిధిలో వర్షాధారంగా వేలాది ఎకరాలలో సెనగ పంటను రైతన్నలు సాగు చేశారు. దాదాపు పదివేల ఎకరాలలో సాగు చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. పంట సాగు చేసి నెల రోజులు కావస్తుండడంతో పచ్చదనాన్ని కప్పుకుంది. మరో వారం పది రోజుల్లో వర్షం పడితే పంటకు డోకా ఉండదని రైతులు భావిస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా సెనగ పంటను సాగు చేసి నష్టాలను మూటకట్టుకుంటున్న రైతన్నలు ఈసారైనా గట్టి ఎక్కిస్తాది అన్న కొండంతఆశగా ఎదురు చూస్తున్నాడు.

ముగిసిన రాష్ట్ర స్థాయి పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా కనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్వంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ సహకారంతో నంద్యాల చిన్న చెరువు నందు గత 2 రోజులుగా జరిగిన రాష్ట్ర స్థాయి కనోయింగ్, కయాకింగ్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి పోటీలను నంద్యాలలో ఏర్పాటు చేసిన కనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్ నాయుడు, జిల్లా కనోయింగ్ ,కయాకింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు. ఈ చెరువును మినీ ట్యాంక్ బండ్ లా అభివృద్ధి చేసి వాటర్ స్పోర్ట్స్ ఉండేలా టూరిజం, క్రీడా శాఖ మంత్రులతో మాట్లాడి తగు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ నంద్యాలలో ఇటువంటి గుర్తింపు పొందిన క్రీడలను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ ఇటువంటి క్రీడాకారులు దేశానికి ఎంతో అవసరమన్నారు. క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహమ్మద్ రఫి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అపర్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుండి సుమారు 130 మంది క్రీడాకారులు ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - వెలుగోడు : సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుతో శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి సారథ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం వెలుగోడు పట్టణం 104వ బూత్ నందు బూత్ ఇంచార్జి, ఐటిడిపి జనరల్ సెక్రటరీ షేక్ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్ర శంకర్ రెడ్డి, మహమూద్, లింగమయ్య గౌడ్,అల్తాఫ్ పాల్గొనడం జరిగింది. అలాగే 110 బూత్ కన్వీనర్ ఆసర్ వజీర్ గారి బూత్ లో 113 బూత్‌లో నాగశేషులు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ గారు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.

శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ పర్యవేక్షణలో కవి సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులుగా హాజరై ఈ. హరినాథ గౌడ్, పూజారి శ్రీనివాసులు, ఎం శ్రీరాములు చైతన్య రథాలు ,గ్రంథాలయ అను అంశంపై చక్కని కవితలు వినిపించి స్వాతంత్ర సంగ్రామం నుండి నేటి వరకు గ్రంథాలయ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రంథాలయాధికారి కవులకు శాలువాతో పాటు మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు గ్రంథాలయ పాఠకులు కె.ఇక్బాల్ ఉపాధ్యాయులు, జి.సుబ్రహ్మణ్యం,వై. రాజశేఖర్, పి.అమృత రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - నందికొట్కూరు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు నందికొట్కూరు మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం నందు నేడు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు తహాశీల్దార్ బి.శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పట్టణ,గ్రామాల ప్రజలు మీ సమస్యలను వినతి పత్రాల ద్వారా తహాశీల్దార్ కార్యాలయం సంబంధిత అధికారులకు ఇవ్వగలరని తెలియజేశారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలనీ కోరారు.

చీరలే శ్రీరామ రక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. పంట చుట్టూ చీరలను కట్టుకుంటున్నారు. గట్ల దగ్గర కర్రలకు ఫ్యాన్ రెక్కలు, సీసాలు ఏర్పాటు వంటివి చేసుకుంటున్నారు. ఇప్పటికే అడవి పందులు మొక్కజొన్న పంటలను నాశనం చేసి నష్టం కలిగిస్తుండడంతో రైతులు తమకు తోచిన ఆలోచనను అమలులో పెడుతున్నారు. చీర రూ.30 ప్రకారం 400 చీరలను కొనుగోలు చేసి పంట పొలాల చుట్టూ ఏర్పాటు చేసుకున్నామని కౌలు రైతులు ఓబులేసు, చాంద్బాష, రామకృష్ణ తెలిపారు. పెద్దవంగలి, చిన్నవంగలి, చింతలచెరువు, పెద్దబోదనం, మల్లేవేముల తదితర గ్రామాల సమీపంలో మొక్కజొన్న పొలాలకు చీరలు కట్టుకున్నారు. చాగలమర్రిలో పూల తోటల వద్ద ఫ్యాన్ రెక్కలకు సీసాలు అమర్చుతున్నారు. దీంతో శబ్దానికి వన్యప్రాణులు పొలాల వైపు రాకుండా పోతున్నాయి.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం గుడిసె కాలి కోనేటి కృష్ణ (దివ్యాంగులు) నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ బ్లడ్ డొనర్స్ టీం సభ్యులు వారి కుటుంబానికి రెండు బియ్యం ప్యాకెట్లతోపాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆదివారం అహోబిలం గ్రామానికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా దాతలు సహకరించి వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టీం సభ్యులు మహమ్మద్ హుస్సేన్,హరీష్, భాష, టి డాట్ కం శివ,సాయి సద్దాం,నూరుల్లా, శివ, మహబూబ్ భాష, సర్దార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు నాగి హర్ష కాంప్లెక్స్ లోని రామకృష్ణ మెడికల్ స్టోర్లో వారాహి సూపర్ స్పెషాలిటీ చిన్నపిల్లల ఆసుపత్రి ప్రొద్దుటూరు వారు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారీ 100 మంది చిన్నారులకు చిన్నపిల్లల వైద్యులు లోకేష్ కుమార్ వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసారు.అనంతరం వైద్యులు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ గురించి తల్లులకు అవగాహన కల్పించారు.పీఆర్ఓవీరకుమార్,మెడికల్ స్టోర్ యజమాని తొమ్మండ్రు నాగేంద్రకుమార్,ఆర్ఎంపి మాలిక్అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిత్య స్ఫూర్తిదాయకాలు పుస్తకాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శ్రీ పింగళి సూరన స్మారక గ్రంథాలయం నంద్యాల శాఖలో గ్రంథాలయాధికారి రాధాబాయి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు నేతృత్వంలో నిర్వహించిన కవి సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కవి కొప్పుల ప్రసాద్ రచించిన “పసి నవ్వుల అలలు” పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు,వెంకట రమణయ్య తదితరుల చిత్రపటాలకు సాహితీవేత్తలు పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. సాహితీవేత్త గెలివి సహదేవుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానపు దారి దీపాలని, మస్తక జ్ఞానం పెరగాలంటే పుస్తకమే ఆధారమని కొనియాడారు. గ్రంథాలయ అధికారిణి రాధాబాయి మాట్లాడుతూ నంద్యాల శాఖ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు కురుమేటి కిషోర్ కుమార్, రచయిత ప్రసాద్, అనంతరం కవులు నరేంద్ర నీలకంఠమాచారి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మహబూబ్ బాషా, శేషఫణి, రత్నలక్ష్మి, కవితా గానం చేశారు. వారిని గ్రంథాలయ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీధర్, ఆదినారాయణ, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు పాఠకులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకై అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - బనగానపల్లె : సీపీఐ జిల్లా పిలుపులో బాగంగా ఆదివారం కైపా గ్రామంలో పేద ప్రజల కోసం ఇళ్ల స్థలాలు అర్జీలు మండల కార్యదర్శి ఏ.సుబ్బారెడ్డి స్వీకరించారు. నేడు గ్రామ, వార్డు సచివాలయంల వద్ద ఇళ్లస్థలాల నిరసన కార్యక్రమం విజయవంతం చెయ్యాలని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కులయప్ప, మధు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలోని గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు పండిట్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు- సంపద గురించి గేయం రూపంలో వివరించి గ్రంథాలయంవలన కలిగే ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ టీచర్ బాబు, మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం క్రమశిక్షణకు నాంది

విశాలాంధ్ర- జూపాడుబంగ్లా : పుస్తక పఠనంతో క్రమశిక్షణకు జీవితం అలవడు తుందని జూపాడు బంగ్లా గ్రంథాలయ శాఖ అధికారిని నూలక ప్రవంతి అన్నారు. శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా కవి సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు అధ్యాపకులు రాయప్పా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కవులు ఏన్నో పుస్తకాలు రచించారని వారికి అంత మేదస్సు ఆ జ్ఞానం రావటానికి ముఖ్య కారణం వారు ఎల్లప్పుడూ పుస్తకాలు చదివే వారిని ఆయన అన్నారు. మనం కూడా అలా చదువు కున్నప్పుడే మనము ఉద్యోగం గాని, వ్యాపారం గాని మనము అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ప్రజల తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకొని.. పేదవారికి సేవ చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఎంబిబిఎస్ లో బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పేదవారికి సేవ చేయాలని ప్రభుత్వ ఖాజీ, ముస్లిం మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్,ఆపుస్మ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు అమీర్ భాష, కౌన్సిలర్ హుస్సేన్ బాష,ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ అన్నారు. సీనియర్ పాత్రికేయులు ముల్లా నిజాముద్దీన్ కుమారుడు ముల్లా అబ్దుల్ కరీం నీట్ ఎంట్రన్స్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మసీదు ఆవరణలో ఆదివారం అబ్దుల్ కరీంకు సన్మాన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కరీం మరియు వారి తండ్రిగారైన నిజాముద్దీన్‌కి శాలువ కప్పి పూల మాలతో సత్కరించి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మహ బూబ్ బాష, అల్లా బకష్ మరియు ఆవాజ్ కమిటీ సభ్యులు ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రి, మసివుల్లా, నొస్సం పోస్ట్ మాస్టర్ జాకీర్ హుస్సేన్, పోస్ట్ మెన్ అమీరుల్లా బేగ్, ఇమామ్ హుస్సేన్, అక్రమ్ హుస్సేన్, రహమతుల్లా బేగ్, ముహమ్మద్ యాసిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం వల్ల మేధాశక్తి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధికారి కే.సుజాత ఆది వారం కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలువురు విద్యావంతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మేధాశక్తి లభిస్తుందని సమాజంలో జరుగుతున్నటువంటి అనేక విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవచ్చని అన్నారు. గ్రంథాలయానికి వచ్చి రాష్ట్ర, దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి విద్యా ఉద్యోగ అవకాశాలను తెలుసుకోవచ్చని అలాగే శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం సాధి స్తున్న అభివృద్ధిని తెలుసుకొని మేధస్సును పొందవచ్చని గ్రంథాలయ అధికారి కే సుజాత పిలుపునిచ్చారు. విద్యార్థులు, ప్రజల తదితరులు ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

CHANGE OF SURNAME

I, **MANUPADI YOGITHA** (Old Name), W/o. **Chittori Ganga Nagarjuna**, Resident of Door No.2-91/3/8A, Urban Coloni, Atmakur, Nandyal District - 518422, Andhra Pradesh. I have changed my surname as **MANAPADI YOGITHA** (New Name) W/o. **Chittori Ganga Nagarjuna**. Hereafter my surname is known as **MANAPADI YOGITHA** (New Name) W/o. **Chittori Ganga Nagarjuna**.

CHANGE OF NAME

I, **CHITTORI NAGARJUNA** (Old Name), S/o. **Chittori Sankara Rao**, Resident of Door No.2-91/3/8A, Urban Colony, RW 19, Atmakur, Nandyal District - 518422, Andhra Pradesh. I have changed my name as **CHITTORI GANGA NAGARJUNA** (New Name) S/o. **Chittori Sankara Rao**. Hereafter my name is known as **CHITTORI GANGA NAGARJUNA** (New Name) S/o. **Chittori Sankara Rao**.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 18, నవంబర్ 2024

జల్లెడ పట్టు... జేబులు నింపుకో..

* హంద్రీనదిలో జోరుగా అక్రమ ఇసుక రవాణా
* అక్రమ వ్యాపారుల చేతిలో హంద్రీనది
* ప్రభుత్వ ఆదాయానికి గండీ
* మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు
* అడుగంటి పోతున్న భూగర్భ జలాలు
* లబోదిబోమంటున్న రైతులు, ప్రజలు

విశాలాంధ్ర - కల్లూరు: హంద్రీ నదిలో అక్రమ ఇసుక వ్యాపారులు పుట్టగొడుగుల్లా పుటుకొచ్చి, జల్లెడ పడుతూ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లకు పరిగెడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న హంద్రీ నదిలో ఇసుకను ఇష్టానుసారంగా అక్రమార్కులు తరలిస్తున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు నెలకొన్నాయి. మండల పరిధిలోని లక్ష్మీపురం, దూపాడు, అశ్వత్థాపురం పెద్దటేకూరు రేమదూరు, బస్తిపాడు, పుసులూరు, బొల్లవరం ,నాయకల్లు, దొడ్డి పాడు, శరీరం నగర్, పందిపాడు, పాత కల్లూరు వరకు ఆయా గ్రామాల్లో అక్రమ ఇసుక వ్యాపారులు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని, హంద్రీ నదిలోని ఇసుకను రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకుంటునార్రు. సంబంధిత అధికారులు మాత్రం మ్యామ్యాలకు అలవాటుపడి, చుట్టపు చూపులా వచ్చి, వెళ్లడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. హంద్రీ నది దాదాపుగా కల్లూరు మండలం 25 కిలోమీటర్ల మేర ఆయా గ్రామాల గుండా విస్తరించి ఉండడంతో పాటు హంద్రీ నదికి పక్కనే రహదారులు ఉండడంతో అక్రమ ఇసుక వ్యాపారుల ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా పోయింది. పాత కల్లూరు నుండి రేమదూరు వరకు అందరికీ పడమర వైపు బీటీ రోడ్డు అనుగొండ వరకు వెళ్లడంతో ఎక్కడ చూసినా హంద్రీ నదిలోకి అక్రమ రహదారులు ఏర్పడ్డాయి. మరోవైపు కిలో మీటర్ మేర జాతీయ రహదారి 44 పక్కనే ఉండడంతో ఇసుక తరలింపునకు సులభతరం అవడంతో వ్యాపారులు వారి వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. పగలు ఎద్దులబండ్ల సహాయంతో అను వైన ప్రాంతాలలో ఇసుకను నిలువ చేసుకొని రాత్రి వేళల్లో ప్రాంతాల్లో ట్రాక్టర్లు, టిప్పర్లు, ట్రాలీ ఆటోల తదితర వాటిలో ఇసుకను వెంచర్లకు తరలిస్తూ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తు న్నారు.

గత దశాబ్దాల పాటు హంద్రీ నదిలో ఏ ఒక్క గ్రామంలో కూడా ఇసుకను తరలించుకు నేందుకు అను మతులు ఇచ్చిన దాఖలాలు లేవు. గ్రామాలలో గృహాల అవసరాల నిమిత్తం మాత్రమే గ్రామ కమిటీ పెద్దల అనుమతుల మేరకు ఇసుకను తరలించుకునె వెసులు బాటు కల్పిం చారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల అండదండలతో ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని ఆరోపణలు గ్రామాల్లో వినిపిస్తు న్నాయి. హంద్రీ పరివాహ కమిటీ సభ్యులు దశాబ్దాలుగా కొన్ని కట్టుబాట్లు పెట్టి పరిరక్షించు కుంటూ వస్తున్న ఆన వాయితీకి అధికార పార్టీ నాయకులు తూట్లు పొరిచి ఇసుకను ఇష్టానుసారంగా నది నుండి తరలి స్తున్నారనె గుసగుసలు వినిపిస్తున్నాయి. నాయకల్లు గ్రామం లో గత రెండు నెలల క్రితం ఇతర ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్లు ఇసుకను తరలి స్తున్నారని పలుమార్లు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన అక్రమ వ్యాపారుల నుండి మామూలు పుచ్చుకోవడమే తప్ప పట్టించుకోలేదని గ్రామస్తులే పథకం పని ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని జరిమానాలు విధించినట్లు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. బస్తిపాడు గ్రామంలో గత పది రోజుల క్రితం వెల్దుర్తి మండలానికి చెందిన రెండు ట్రాక్టర్లను గ్రామస్తులే పట్టుకొని జరిమానాలు విధించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. అయితే బస్తి పాడు గ్రామంలో ప్రస్తుతం పని చేస్తున్న వీఆర్వో వెల్దుర్తి మండలం లో పనిచేసే బదిలీపై రావడంతో ఆయన ప్రమేయంతోనే వెల్దుర్తి మండలానికి చెందిన ట్రాక్టర్లు బస్తిపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇసుకను తరలించక పోతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పుసులూరు గ్రామంలో అనుగొండ గ్రామా నికి చెందిన కొంతమంది ఇసుకను తరలిస్తున్నట్లు తెలుసుకొని హెచ్చరి కలు జారీ చేసినట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ఎక్కడ చూసినా అక్రమ ఇసుక రవాణా వ్యాపారులు జోరుగా వ్యాపారం చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడు తున్నా, వాటిని పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు టిప్పుల ప్రకారం మామూలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూగర్భ జలాలు ఇంకిపోయి ఎక్కడ చూసినా రాళ్లు తేలి ఇసుక కనుమరుగైపోవడంతో తాగు, సాగునీటి కష్టాలు తీవ్రమవుతున్నాయని ఆయా ప్రాంతాల లోని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక వ్యాపారులపై ప్రత్యేక చొరవ తీసుకొని ఇసుకను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

విశాలాంధ్ర - కర్నూలు: పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని జరుగుతున్న సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన ధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ హాజరవుతున్నారని ఆ పార్టీ నగర కార్య దర్శి పి.రామ కృష్ణా రెడ్డి, నగర సహాయ కార్యదర్శులు మహేష్, జి.చంద్ర శేఖర్, డి.శ్రీనివాస రావులు ఓ సంయుక్త ప్రకటనలో ఆదివారం తెలిపారు. నగరంలో వేలాదిమంది పేదలు ఇంటి స్థలం లేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, నగరాలలో రెండు సెంట్ల స్థలము ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు పెంచాలని, ప్రభుత్వమే ఇసుక, సిమెంటు, స్టీలు ఫ్రీగా ఇవ్వాలంటూ ధర్నా చేపడుతు న్నట్లు తెలిపారు. సోమవారం 9 గంటలకు సీపీఐ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి, కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్య క్రమాన్ని జరుగుతుందని, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం సీఆర్ భవన్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరు సాగించాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు హాజరై, పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని విద్యార్థి లోనికి పిలుపునిచ్చారు. ఏఐఎస్ ఎఫ్ నగర అధ్యక్ష, కార్యధర్శులు అభి, అశోక్, నగర నాయకురాలు వందు, సునీల్, అధిల్ బాష, తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు సచివాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ముస్లిం స్ట్రీట్, రెడ్డి బావి వీధులలో ఇల్లు లేని పేదలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. నేడు సచివాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజ నేయులు, సహాయ కార్యదర్శులు ఎంకే సుంకన్న, శ్రీనివాసులు, నాయకులు ఖాన్, కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు నష్టం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వం చొరవ చూపక పోవడంతో వ్యాపారస్తులు సిండికేట్గా మాకి రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మార్కెట్ యార్డుల్లో పత్తి, వేరుశనగ, ధరలు పతనమయ్యాయన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారని, ఎంతో కష్టపడి లక్షల్లో పెట్టుబడులు పెట్టి ధరలు గిట్టుబాటు ధర లేదని, పెట్టుబడి అప్పులు తీర్చుకోలేక ఆత్మాభిమానంతో చనిపోవడం జరుగుతోందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా కోశాధికారి చిన్నన్న, సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మాలిక్, శాంతన్న, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కేసి జబ్బర్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, ఖాజా పాల్గొన్నారు.

నూతన ముఖ ద్వార పూజ మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు :మండల కేంద్రమైన పెద్ద కడబూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ పెద్ద లక్ష్మమ్మ అవ్వ నూతన దేవాలయం నిర్మాణంలో భాగంగా ఆదివారం గర్భగుడి నూతన ముఖ ద్వారానికి ఆలయ అర్చకులు విశ్వబ్రాహ్మణ నరసింహాచారి, కేశవాచారి, ఈరన్న ఆచారి, పురోహితులు శేషగిరి, జంగం పంపాపతి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడి ముఖ ద్వారమునకు జలాభిషేకము, గంధాభిషేకం, పంచామృతా భిషేకం, పూలు, పూలహారాలు, నూతన వస్త్రాలతో ముఖ ద్వారంను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ పెద్దలు రామలింగారెడ్డి, కరణం కృష్ణమూర్తి, నరవ రమా కాంత రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, విరుపాక్షి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ రామిరెడ్డి, నవీన్ రెడ్డి, ఎర్రన్న, బాబు, వీరేష్, మల్లికార్జున, మీసేవా ఆంజనేయ, మబ్బు ఆంజనేయ, దస్తగిరి, ఓబులేశు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

మీడియా పాత్ర ప్రశంసనీయం

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాద్ రావు, అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్ గుప్తా అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని సీనియర్ పాత్రికేయులను సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, ఆవోపా సభ్యులు మాట్లాడుతూ సమ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజలను ఉత్తేజిత పరచడంలో మీడియా పాత్ర ఎనలేనిదన్నారు. పరిశోనాధత్మక, పరిశీలనాత్మక వార్తలతో సమస్యలను కుంభకో ణాలను తెరపైకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులు వార్తలను క్లుప్తంగా రాస్తూ జరిగిన సంఘటనలు కంటికి కనబడే విధంగా ప్రచురిస్తూ సమాజాన్ని జ్ఞానోపదేశం చేయడంలో మొదటి స్థానంలో ఉన్నారని కొనియాడారు. డిజిటల్, సోషల్ మీడియా ఉన్నప్పటికీ పత్రికలకు ఉన్న విలువ ఏనాటికి తగ్గదని అన్నారు. జర్నలిజంలో మహిళలు సైతం తమ సత్తాను చాటడం అభినందనీయమని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు తమ అనుభ వాలను పంచుకున్నారు. పట్టణంలోని సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ గౌస్, మునెప్ప, మహ మ్మద్ హుస్సేన్ భాష, నాగరాజు, యువరాజు, చిన్న, రఘు, వెంకటేష్లను సన్మానించారు. లైయన్స్ క్లబ్ సభ్యులు వన్నప్ప రాజు, మల్లికా ర్జున గౌడ్, ఓంకార్, ఆవోపా కోశాధికారి వెంక టేశ్వర్లు, సభ్యులు వెంకటేష్ బాబు, కిరణ్, ఆవోపా మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మమతాశ్రీ, సంగీత,హిమబిందు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గ్రామాల్లోని వారికి మూడు సెంట్లు, పట్టణాల్లోని వారికి రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషు కుమార్లు పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో అర్హులైన నిరుపేదల దగ్గరకు వెళ్లి వారి నుండి ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలను వ్రాయించి అర్జిదారులందరు సోమవారం గ్రామ సచివాలయం వద్ద ధర్నాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు ఆదినారాయణ, విజయ్ కుమార్, చంద్రశేఖర్, రజాక్, నరసింహులు, ఉప్పరిమహాలక్ష్మి, వెంకటలక్ష్మి, చాంద్, బి.సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

44వ వార్డులో కమిషనర్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని 44వ వార్డు వెంకటరమణ కాలనీలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆదివారం పర్యటించారు. పలు వీధుల్లో నెలకొన్న సమస్యలను, కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, పార్కు స్థలాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి పైప్లైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను పరిశీలించిన కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కుల మతాలకు అతీతంగా సామూహిక వనభోజనాలు

విశాలాంధ్ర - ఆదోని : కుల మతాలకతీతంగా సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిధిలోని తిరుమల నగర్కు చెందిన కాలనీ కమిటీ సభ్యులు రఘురామయ్య, శ్రీకాంత్, గోవిందరాజులు, గోపాల్ తెలిపారు. ఆదివారం తిరుమల నగర్లో సామూహిక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తిరుమల నగర్లో నివాసం ఉంటున్న ప్రతి కుటుంబ సభ్యుడు సామూహిక వనభోజనాల్లో పాల్గొనే విధంగా కమిటీ ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చిందని తెలిపారు. గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న సామూహిక వనభోజనాలతో ఆదర్శప్రాయంగా ఉండాలని, కుల మతాలకతీతంగా మనమందరం కలిసి మెలిసి ఉండాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వనభోజనాల్లో వందలాదిమంది కాలనీవాసులు, మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు కోరారు. ఆదివారం కల్లూరు ఏరియా వార్డుల్లో రాజీవ్ గృహకల్ప చెన్నమ్మ సర్కిల్ పందిపాడు ముజఫర్ నగర్, బీఆర్ రెడ్డి నగర్, కల్లూరు, రాఘవేంద్ర నగర్, శరీన్ నగర్, కస్తూరి నగర్, సవారి తోట, ఉద్యోగ నగర్, సాంబశివ నగర్, మమ్మద్ నగర్ తదితర ప్రాంతాల్లోని పేద ప్రజలను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కర్నూలు నగరంలో రెండు సెంట్లు స్థలం ప్రభుత్వం ఇచ్చే విధంగా సీపీఐ కోరుతుందని, అందులో భాగంగానే ప్రజలందరూ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. నగర కార్యవర్గ సభ్యులు కుమార్, సోమన్న, రాజీవ్ గృహ సెక్రెటరీ రామాంజనేయులు, ముజఫర్ నగర్ శాఖ సెక్రెటరీ రబియా పాల్గొన్నారు.

ధనం, ధైర్యానికి మించినదే చదువు..

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ధనం, ధైర్యానికి మించినదే చదువు అంటూ ప్రతి పేద, రైతు కుటుంబాలు చదువును ప్రోత్సహించాలని నవోదయ, సైనిక్ గురుకుల డైరెక్టర్ ఫ్యాకల్టీ హరి కృష్ణ, తెలుగు పండిట్ మల్లికార్జునలు కోరారు. ఆదివారం పట్టణంలోని ఓల్డ్ బ్రిడ్జి సమీపంలో ఉన్న గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వర్షకోత్సవ వేడుకలు గ్రంథాలయ అధికారి సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ చదువును ఎవ్వరు దోచుకునేందుకు ఆస్కారం లేదని,ప్రతి విద్యావంతుడు గ్రంధాల యానికి వెళ్లి జ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. గ్రంథాలయం విజ్ఞానానికి గుండెకాయ లాంటిదని చెప్పుకొచ్చారు. పుస్తకంలేని ఇల్లు ఆత్మలేని దేహం లాంటిదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

నేడు నగరపాలకలో వినతుల స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలు ఉంటే, అర్జీ, ఆధార్ కార్డు, సంబంధిత వివరాలతో వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, నగరపాలకు సంబంధించి అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

ఆధార్ కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్, కొత్తపేట దగ్గర ఉన్న కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తమతో పాటు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని, జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

బెలూంలో త్రైత సిద్ధాంతం ప్రచారం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సభ్యులు ఆధ్యాత్మిక గ్రంథాల ఇంటింటి ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకొని కొలిమిగుండ్ల శాఖ ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి శతాధిక ఆధ్యాత్మిక గ్రంథాల పవిత్రత, విశిష్టతను తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఆధ్యాత్మిక గ్రంథాల రచనలో స్వామివారి సంచలనాత్మకమైన విషయాలను తెలియజేస్తూ విశిష్ట రచనలు చేశారని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ స్వామి వారి గ్రంథాలను చదివి దైవ మార్గంలో నడవాలని కోరారు. సంజీవ్ బాబు, జనార్ధన్, సురేష్,పెద్దయ్య, గణపతి, మద్దిలేటి,బాబు, మల్లేష్ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయి

విశాలాంధ్ర - బనగానపల్లె : కార్తీక వనభోజ కార్యక్రమ ఐక్యంగా ఉండానికి దోహదం చేస్తాయని బిసి ఇంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని నీలకంతేశ్వర సామి దేవాలయంలో కుర్నీ (నేసే) దైవాచార సంఘం వారి ఆహ్వానం మేరకు కార్తీక మాస వన భోజన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కార్తీక వన భోజ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఐక్యమత్యం పెంపొందుతుందన్నారు. ముందుగా బీసీ ఇంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిధుల దుర్వినియోగంపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టాలి ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ బొగ్గుల తిక్కన డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రచ్చుమర్రి గ్రామ పంచాయతీ నందు 2019 నుండి నిధుల వినియోగించిన సంబంధించిన వివరాలను మంత్రాలయం మండలము ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ అడ్వైసర్ విజయ్ కుమార్ 2005 యాక్ట్ ప్రకారం సమాచారం అడిగామని, దాదాపుగా 4 నెలలు తరువాత తప్పుదు సమాచారం ఇచ్చారన్నారు. పంచాయతీ కార్యదర్శికి సమా చారం హక్కు చట్టం గురించి కనీసం అవగాహన లేదని, ఉన్నతాధికారులు అయినా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కనీసం అవగాహన లేకుండా, సమాచారం పట్ల నిర్లక్ష్యం వహించారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు రచ్చమడి గ్రామ పంచాయతీ నిధులపై ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి పనిని పర్యవేక్షించి ప్రభుత్వ సొమ్మును కాపాడాలని ఆయన తెలిపారు.

ఉత్సాహంగా కార్తీక వన బోజనాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక బీరప్ప స్వామి దేవాలయం వద్ద కురువ మాదాసి, కురువ మదారి, కురువ సంఘం నగర కమిటీ అధ్యక్షులు ఎల్లప్ప అధ్యక్షతన ఆదివారం కార్తీక వనబోజనాలు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కురువ కార్పోరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురువలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో 51 కార్పోరేషన్ లు ఏర్పాటు చేసిన కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు కార్పోరేషన్లకు కార్యాలయాలు ఏర్పాటు చేస్, నిధులు సైతం ఇస్తున్నారన్నారు. సభాధ్యక్షులు ఎల్లప్ప మాట్లాడుతూ జిల్లాలోని కురువలందరినీ ఒక తాటిపై నడపడం కోసమే ఈ వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాదాసి, కురువ మదారి, కురువ సంక్షేమ సంఘం వ్యవస్థాపక దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు రామ్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు బత్తిని వెంకటరాముడు, ఫారెస్ట్ అధికారి రామచంద్రుడు, మాదారి కురువ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సుంకన్న, మదాసి కురువ మదారి కురువ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు తిరుమలేశు, కురువ మదారి,కురువ మదాసి కురువ సంఘం కోశాధికారి మహేంద్ర, శివయ్య, పెద్దపాడు శివ, నారాయణ, ఇతర కులస్తులు అత్యధికంగా పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం సీఆర్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరు సాగించాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీ రింగ్, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబ ర్స్‌మెంట్, వసతి దీవెన బకాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. విద్యార్థులు హాజరై, పెద్ద సంఖ్యలో విజయ వంతం చేయాలని విద్యార్థి లోనికి పిలుపుని చ్చారు. ఏఐఎస్ ఎఫ్ నగర అధ్యక్ష, కార్యధర్శులు అభి, అశోక్, నగర నాయకు రాలు పందు, సునీల్, అధిల్ బాష, పాల్గొన్నారు.

కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల స్థానిక మూల మట్టం నందు జరిగిన బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సంఘం 10వ వార్షిక కార్తీకమాస వన భోజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, వ్యవసాయ మార్కెటింగ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు గంగిశెట్టి రాజేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్ వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆర్యవైశ్యులకు సుముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవుల్లో రాష్ట్ర పదవులు, మంచి స్థానాన్ని కల్పించి వారి అభివృద్ధికి సహాయపడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా వారి వెంట నేనుంటానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి కసెట్టి చంద్ర, కోశాధికారి మిరియాల చంద్ర మౌళి, కసెట్టి కృష్ణమూర్తి, బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, సుబ్బరామయ్య, రామసుబ్బయ్య, నవీన్, శ్రీకాంత్, నారాయణ శ్రీనివాసులు, కృష్ణ, కంభం శ్రీనివాసులు పాల్గొన్నారు

వైసీపీ సుపరిపాలనే శ్రీరామరక్ష

విశాలాంధ్ర - ఆదోని రూరల్: వైసీపీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు, ప్రతి గడపకు శ్రీరామ రక్ష మాదిరిగా భరోసా ఉండేదని ఆదోని వైసీపీ యువనేత ఆరెకల్ బళ్లారి రాముడు అన్నారు. తాడేపల్లిలో వైసీపీ ఆఫీసులో వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు.వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమం అందిస్తూ, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కల్పిస్తూ పేద, బడుగు ,బలహీన వర్గాలకు కొండంత భరోసాని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం వస్తే తప్ప సామాన్య ప్రజలు బాగుపడే ప్రసక్తే లేదని ఆయనకు వివరించారు.

అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక అలంకరణ

విశాలాంధ్ర - ఆదోని : శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దీక్షలు కార్తీక మాసం కావడంతో అయ్యప్ప భక్తులు మాలలు ధరించి అయ్యప్ప మీద వారికి ఉన్న భక్తిని చాటుకుంటూ కఠిన దీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న కోర్టు గుడిలో కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి బిచ్చలి మోహన్ స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష అంటే కఠిన దీక్ష అని, ఆ కఠినాన్ని ఇష్టంతో స్వామి మాల ధరించి నిత్యం ఉదయము, సూర్యోదయం ముందు, సాయంత్రం సూర్యాస్తమం తరువాత సమయంలో చన్నీటి స్నానము చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారిపై నమ్మకముంచి ఒక్క పూట భుజిస్తూ నిత్యం సమీపంలో ఉన్న గుడికి వెళ్లి స్వామి వారిని దర్శిస్తూ భజనలు చేస్తూ కఠిన బ్రహ్మచర్యం పాటిస్తూ భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు తీర్చే దేవుడని ఆయన అన్నారు. చాలా మంది దీక్షను తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా మండల కాలం మాల ధరించి స్వామివారిని పూజించాలని తెలిపారు. కొంతమంది తెలియక 11 రోజులు మాల ధరించి ఇరుముడి కట్టుకొని సన్నిధికి వెళుతున్నారని, ఇలా చేయడం తప్పు అని ఆయన తెలిపారు. కీర్తిశేషులు తమ గురుస్వామి జగ్గన్న స్వామి చూపించిన మార్గంలోనే ఇప్పటికీ నడుచుకుంటూ ఉన్నామన్నారు. గురుస్వాములు శివ స్వామి, శ్రీనివాసులు స్వామి, కృష్ణ స్వామి, రామస్వామి, భాస్కర్ స్వామి, జై రామ్ స్వామి, మణి స్వామి, తబల మోహన్ స్వామి, చంద్రమోహన్ స్వామి ,ఈరన్న స్వామి,పెద్ద ఎత్తున స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యాగంటికి రావాలంటూ బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లె : శివపార్వతులకు కార్తీక మాసం ఎంతో పవిత్ర మైనది. కార్తీక సోమవారం నాడు స్వాములవారికి ప్రత్యేక పూజలు కుంకు మార్చన తదితర కార్యక్ర మాలు చేపట్టడం జరుగు తుంది. ఈ మేరకు ఆది వారం నాడు బనగానపల్లె పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయంలో ఆలయ ఈవో చంద్రుడు, యాగంటి పల్లె ఉపసర్పంచ్ మౌలీశ్వర్ రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, చిన్ను, దేవుడులు కలిసి కార్తిక సోమవారం నాడు యాగంటి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని బీసీ రాజారెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసి దృశ్యాలతో బీసీ రాజారెడ్డిని సత్కరించారు. బీసీ రాజారెడ్డి మాట్లా డుతూ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనలో చేరిన యువత

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో రజక సంఘ యూత్ ప్రెసిడెంట్ శివ, శేఖర్, సాయిబాబా నగర్ యువకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాచమడుగు చందు , సుందర్ మాట్లాడుతూ యువత రాజకీయాలను సామాజిక బాధ్యతగా భావించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకవెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. జనసేన నాయకులు కిశోర్, చిన్న, మధు,శ్రీనివాసులు, రవి,కమల్,జిలాని, హుస్సేన్ పాల్గొన్నారు.

మీడియా పాత్ర ప్రశంసనీయం

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాద్ రావు, అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్ గుప్తా అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని సీనియర్ పాత్రికేయులను సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, ఆవోపా సభ్యులు మాట్లాడుతూ సమ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజలను ఉత్తేజిత పరచడంలో మీడియా పాత్ర ఎనలేనిదన్నారు. పరిశోనాధత్మక, పరిశీలనాత్మక వార్తలతో సమస్యలను కుంభకో ణాలను తెరపైకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులు వార్తలను క్లుప్తంగా రాస్తూ జరిగిన సంఘటనలు కంటికి కనబడే విధంగా ప్రచురిస్తూ సమాజాన్ని జ్ఞానోపదేశం చేయడంలో మొదటి స్థానంలో ఉన్నారని కొనియాడారు. డిజిటల్, సోషల్ మీడియా ఉన్నప్పటికీ పత్రికలకు ఉన్న విలువ ఏనాటికి తగ్గదని అన్నారు. జర్నలిజంలో మహిళలు సైతం తమ సత్తాను చాటడం అభినందనీయమని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు తమ అనుభ వాలను పంచుకున్నారు. పట్టణంలోని సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ గౌస్, మునెప్ప, మహ మ్మద్ హుస్సేన్ భాష, నాగరాజు, యువరాజు, చిన్న, రఘు, వెంకటేష్‌లను సన్మానించారు. లైయన్స్ క్లబ్ సభ్యులు వన్నప్ప రాజు, మల్లికా ర్జున గౌడ్, ఓంకార్, ఆవోపా కోశాధికారి వెంక టేశ్వర్లు, సభ్యులు వెంకటేష్ బాబు, కిరణ్, ఆవోపా మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మమతాశ్రీ, సంగీత,హిమబిందు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గ్రామాల్లోని వారికి మూడు సెంట్లు, పట్టణాల్లోని వారికి రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషు కుమార్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో అర్హులైన నిరుపేదల దగ్గరకు వెళ్లి వారి నుండి ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలను వ్రాయించి అర్జీదారులందరు సోమవారం గ్రామ సచివాలయం వద్ద ధర్నాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు ఆదినారాయణ, విజయ్ కుమార్, చంద్రశేఖర్, రజాక్, నరసింహులు, ఉప్పరిమహాలక్ష్మి, వెంకటలక్ష్మి, చాంద్, బి.సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

44వ వార్డులో కమిషనర్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని 44వ వార్డు వెంకటరమణ కాలనీలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆదివారం పర్యటించారు. పలు వీధుల్లో నెలకొన్న సమస్యలను, కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, పార్కు స్థలాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి పైప్‌లైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను పరిశీలించిన కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పెళ్లి కానుక అందజేత : మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె : నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. ఈమేరకు ఆదివారం అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన అంగిరేకుల వెంకటలక్ష్మమ్మ, పెద్ద నాగయ్య దంపతుల కుమార్తె కు పెళ్లి కానుక అందజేశారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు మాత్రమే ఉచితంగా పెళ్లి కానుక అందజేయడం జరుగుతుందన్నారు. పెళ్లి కానుకలో పెండ్లి కుమార్తెకు చీర, పెళ్లి కుమారుడికి ప్రముఖ షియారాం కంపెనీ సర్ట్, పాయింటు ఉంటాయన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర- అవుకు : పట్టణంలోని మెట్టుపల్లి దారిలో సుద్ద కొండపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో గురు స్వాములు వెంకటరమణ నాయక్ స్వామి, సుబ్బయ్య స్వామిల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులు పడి పూజా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేకంగా తెప్పించిన అరటి పిలకలతో మండపం ఏర్పాటు చేసి 18 మెట్లు తయారుచేసి స్వామిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి మెట్టుకు దీపాలను వెలిగించి స్వామి కీర్తనలను స్మరించారు. అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. గురు స్వాములు వెంకటరమణ నాయక్ స్వామి, సుబ్బయ్య స్వామిలు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్టగా 41 రోజులు దీక్షను చేపట్టి ఇరుముడులతో స్వామి సన్నిధానానికి చేరుకొని స్వామి దర్శనం చేసుకోవడంతో దీక్ష ముగుస్తుందని అన్నారు. బత్తిని మద్దిలేటి గౌడ్, అయ్యప్ప స్వాములు వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, అరుణ్ నాయక్, మధు, రమణ తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడి మృతి బాధాకరం : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి ఫరూక్ నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన 1994-99 మధ్య కాలంలో ఆయన పని చేశారని అప్పుడు ఆయన తనకు బాగా పరిచయమని, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, వ్యవసాయ మార్కెటింగ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు గంగిశెట్టి రాజేశ్వరరావు, నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు.

రెడ్డి కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రెడ్డి కులస్తులందరూ ఐక్యమత్యంగా ఉండాలని మాజీ కాటన్ బోర్డ్ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు), రాష్ట్ర ఓసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.కరుణాకర్ రెడ్డిలు అన్నారు. ఆళ్లగడ్డ పట్టణ శివారులో ఉన్న కాచింతల క్షేత్రంలో ఆదివారం రెడ్డి కులస్తుల కార్తీక వనభోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు) జి.కరుణాకర్ రెడ్డి, ఇంజెటి రంగేశ్వర్ రెడ్డి, మల్లేశ్వర రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి కులస్తులందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కులస్తులకు ఆర్థికంగా బలంగా ఉన్న కులస్తులు అందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ వనభోజన కార్యక్రమాలలో గాలి రామ సుబ్బారెడ్డి, కరుట్ల స్వామి రెడ్డి, పీజీ మహేష్ రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, లాయర్ సుబ్బారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, సివి నాగేశ్వర్ రెడ్డి లతో పాటు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - మహానంది : మహానంది మండలంలోని తిమ్మాపురం, కృష్ణ నంది సమీపంలో ఐదు మామిడి చెట్ల వద్ద విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అరటి గెలలను డీసీఎం వ్యాన్ లో నింపిన అనంతరం వస్తుండగా ప్రమాదవశాత్తు అరటి గెల యొక్క తొండం 11 కెవి విద్యుత్ వైర్ ను తాకడంతో ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. డ్రైవర్ రాఘవేంద్ర, కూలీ పనికి వెళ్లిన అబ్బీపురం గ్రామానికి చెందిన నాగూర్ బాష ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 11 కేవీ విద్యుత్ లైన్‌ను అరటి గెల తాకిన సందర్భంలో వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం నుండి దూరంగా దూకి ఉండి ఉంటే ప్రమాదం సంభవించి ఉండేది కాదని, సంఘటన సమయంలో వాహనంలోని ఒక వ్యక్తి కిందికి దిగే సమయంలో ఒక కాలు భూమి మీద మరో కాలు వాహనంపై ఉండడంతో విద్యుత్తు ప్రసరించి ప్రమాదం సంభవించినట్లు ఒక అంచనాకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై విచారణ చేస్తున్నామన్నారు. పోలీసులు కూడా ఈ సంఘటనకు సంబంధించి విచారిస్తున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను విక్రయించేందుకు తరలించిన రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశామని ఎస్సై రమేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. వైయస్సార్ జిల్లా దేవగుడి నుంచి రెండు ట్రాకర్లలో ఇసుకను అక్రమంగా తరలించి చాగలమర్రి పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు వచ్చిన రెండు ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసి స్టేషన్కు తరలించామని ఎస్సై వివరించారు.

మెట్ల పూజలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామం నిర్వహించిన అయ్యప్ప స్వామి మెట్ల పూజా కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల విజయేంద్ర రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య సంఘం నాయకుడు వంకదార సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మెట్ల పూజ కార్యక్రమంలో గంగుల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మెట్ల పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు కోటపాడు వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు, అభిమానులు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న భూమా

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో టిడిపి యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత రెడ్డి పాల్గొన్నారు. శిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన గంగ దాసరి శ్రీనివాసరెడ్డి అను టిడిపి నాయకుడి కుమార్తె వివాహానికి మరియు మోత్కులపల్లి గ్రామంలోని సల్లేపల్లి వెంకట నారాయణ రెడ్డి కుమారుడు వివాహానికి భూమ విఖ్యాతరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరైన భూమా విఖ్యాత్ రెడ్డికి గ్రామ టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలోని గాంధీ నగర్ లో వెలసిన సత్యనారాయణ స్వామి దేవాలయం నందు దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారు. సత్యనారాయణ స్వామి దేవాలయం నందు మనస దేవి, కుమారస్వామి, నాగదేవత గ్రహమూర్తులను ఆదివారం మూడవరోజు ఘనంగా పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయ ప్రధాన అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.